సాక్షి
బాపట్ల

బుధవారం । 27 । నవంబర్ । 2024



చెన్నకేశవస్వామికి పూజలు

కొల్లిపర : తూములూరులోని చెన్నకేశవ స్వామిగుడిలో చెన్నకేశవ గీతా భక్త భజన బృందం మంగళవారం గీతాపారాయణం చేసింది. తొలుత స్వామికి పూజలు చేశారు.



ఏకాదశ రుద్రాభిషేకం

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం పెదవులి వర్రులోని బాలా త్రిపుర సుందరి సమేత రాజరాజ నరేంద్రస్వామిగుడిలో మంగళ వారం ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు.

వల్లభేశ్వరునికి ఏకాదశి పూజలు



రొంపిచర్ల: విప్పర్ల గ్రామంలోని గంగా పార్వతీ సమేత వల్లభే శ్వరస్వామి ఆలయం లో కార్తిక ఏకాదశి పూజలను మంగ ళవారం నిర్వహిం చారు. ఏకాదశి రుద్రాభిషేకాలు చేశారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

న్యూస్‌రీల్

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కమిటీలు

బాపట్ల: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా తల్లిదండ్రుల కమిటీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణపై సచివాలయాల సిబ్బందితో మంగళవారం స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. విద్యార్థుల జీవితాలు మెరుగుపడే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 7వ తేదీన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. విద్యార్థుల గృహాలకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. సమావేశం ప్రాధాన్యతను వివరించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మార్చే సమావేశాల ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోటి దీపోత్సవం



తెనాలి: పవిత్ర కార్తిక మాసం ఏకాదశి రోజైన మంగళవారం సాయంత్రం స్థానిక బాలాజీరావుపేటలోని శ్రీపట్టాభి రామస్వామి దేవస్థానంలో కోటి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. వార్డు మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరం సంజీవరెడ్డి–వరలక్ష్మి దంపతులచే ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుందరాచారి, పూజారి నాగమారుతి, మెట్టు శ్రీనివాసరెడ్డి, రమాదేవి, భక్తులు పాల్గొన్నారు.

సీసీఐ జీఎంగా రాజేంద్ర షా

కొరిటిపాడు:కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్‌గా రాజేంద్ర షాను నియమిస్తూ మంగళవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఐ పత్తి కొనుగోలు విషయంలో ఇప్పటి వరకు జీఎంగా పనిచేసిన అమర్‌నాథ్‌రెడ్డిపై రైతుల నుంచి ఫిర్యాదులు అందడంతో ఆయనపై బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. సీసీఐ కార్యాలయంలో ఓఎస్‌డీగా ఆయన్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటి, రెండు రోజుల్లో రాజేంద్ర షా బాధ్యతలు స్వీకరించనున్నారు.

అత్యవసర వైద్య సేవలకు 104కు ఫోన్ చేయాలి

గుంటూరుమెడికల్: 108 వాహన సిబ్బంది సమ్మె కారణంగా అత్యవసర పరిస్థితిలో, వాహన సదుపాయం కావలసిన వారు 104కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి మంగళ వారం తెలిపారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇతర సహాయ, సలహాలు పొందటానికి సెల్ నెంబర్ 72075 95104 ను సంప్రదించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన



పెదకాకాని: శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా దాతల సహకారంతో స్వామికి లక్ష బిల్వార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని దేవస్థానం స్థానాచార్యులు పొత్తూరు సాంబశివరావు, ప్రధాన అర్చకులు పొత్తూరు లక్ష్మీనారాయణ వరప్రసాద్ ఆధ్వర్యంలో దేవస్థాన వేద పండితులు, అర్చక స్వాములు చేశారు. సహస్ర నామాలతో రుత్విక్కులు లక్ష బిల్వ దళార్చన నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ వారికి లక్ష కుంకుమార్చన చేశారు. ఆలయ ఉప కమిషనర్ కేబీ శ్రీనివాసరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

4న వికాస ఎన్నికలు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అధ్యాపకేతర ఉద్యోగ సంఘం (వికాస) కార్యవర్గానికి ఎన్నికలు డిసెంబర్ 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఆచార్య ఎస్. మురళీమోహన్ తెలిపారు. ఈ మేరకు వికాస మాజీ కార్యవర్గంతో మంగళవారం ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నెల 27, 28వ తేదీల్లో నామినేషన్లు దాఖలు, 29, 30వ తేదీలలో ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నామని పేర్కొన్నారు. పోటీలోని వారి వివరాలు 30వ తేదీ మధ్యాహ్నం వెల్లడిస్తామని చెప్పారు.

ఉద్యమ బాటలో చిరుద్యోగులు

కక్ష సాధింపులకు తెరతీసిన కూటమి సర్కారు



ఈ ఫొటోలోని ఉప్పలపాటి ఏసు మణెమ్మది నగరం మండలం సిరిపూడి గ్రామం. గ్రామైఖ్య సంఘంలో 1998 నుంచి యానిమేటర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఆమె పరిధిలో 43 గ్రూపులు ఉన్నాయి. ఆమె భర్త ఎనిమిది సంవత్సరాల కిందట అనారోగ్యంతో చనిపోయాడు. ఆమెకు ముగ్గురు పిల్లలు. ఇద్దరికి పెళ్లి చేశారు. కుమారుడు చదువుకుంటున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆమె ఏనాడూ రాజకీయాల గురించి ఆలోచించడంకానీ, మాట్లాడడం కానీ చేయలేదు. కానీ ఆమెకు రాజకీయ రంగు పులిమి విధుల నుంచి తొలగించారు. ప్రస్తుతం ఆమె కుటుంబ పరిస్థితి అయోమయంగా తయారైంది.

- జిల్లాలో 220 మంది యానిమేటర్లు తొలగింపు
- ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లను వదలని వైనం
- మధ్యాహ్న భోజన నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లకు ఉద్వాసన
- అయోమయంలో వలంటీర్లు
- నెలల తరబడి జీతాలు చెల్లించకుండానే తొలగింపు
- నేతల తీరుపై మండిపడిన చిరుద్యోగులు
- తొలగింపును నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా
- ఉద్యమాలను ఉధృతం చేస్తున్న ప్రజాసంఘాలు, చిరుద్యోగులు

"మేము అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు అండగా ఉంటాం... చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం... వేతనాలు రెట్టింపు చేస్తాం'' అంటూ ఎన్నికల ముందు చంద్రబాబు హామీల వర్షం కురిపించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారు. చిరుద్యోగులకు రాజకీయ రంగు పులిమి విధుల నుంచి తొలగిస్తున్నారు. వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ తీరుపై జిల్లా వ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. అన్ని వర్గాల ఉద్యోగులు నిత్యం ఆందోళన బాట పడుతున్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న వలంటీర్లు

బాపట్లటౌన్ : బాపట్ల జిల్లాలో గడిచిన ఐదు నెలల కాలంలో 220 మంది యానిమేటర్లను తొలగించారు. అసలు మమ్ములను విధుల నుంచి ఎందుకు తొలగించారో చెప్పాలంటూ యానిమేటర్లు ఆందోళన బాట పట్టారు. మధ్యాహ్నభోజన నిర్వాహకులు 375 మందిని, ఫీల్డ్ అసిస్టెంట్లు 390 మందిని తొలగించారు. శానిటేషన్ సిబ్బందిని కూడా తొలగించారు. ఇలా అన్ని రంగాలకు చెందిన చిరుద్యోగులు ఆగష్టు 12న జిల్లా కలెక్టరేట్ దగ్గర ఆందోళన చేశారు.

'ఆశ'లు నెరవేరేనా?

మమ్ములను మానసికంగా వేధింపులకు గురిచేయటం సరికాదని ఆశా వర్కర్లు నవంబర్ 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. జిల్లాలోని వందలాది మంది ఆశా వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొని కూటమి సర్కార్‌పై నిప్పులు చెరిగారు. ఆశా వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమశాఖ అధికారులు, యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల ప్రకారం వెంటనే జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సమ్మె బాటలో 108 సిబ్బంది



కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న 108 ఉద్యోగులు

పేద ప్రజలకు అత్యవసర సేవలందిస్తూ...ఆపద్బాంధువుగా పేరు తెచ్చుకున్న 108, 104 సిబ్బందిని కూడా కూటమి సర్కార్ తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూనే ఉంది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 108, 104 సిబ్బంది ఈనెల 18న జిల్లా కలెక్టర్ ముందు రిలే నిరాహార దీక్ష చేశారు. 108 సర్వీస్‌లను ప్రభుత్వమే నిర్వహించాలని, 108 సర్వీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు.

అవస్థల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది



కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

గిరిజన బిడ్డల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్నా మాపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని గిరిజన సంక్షేమ శాఖలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని వందల సంఖ్యలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మాకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాడు ఇచ్చారు...నేడు తొలగించారు



నేను యానిమేటర్‌గా 2014లో చేరాను. 2014 నుంచి 2018 వరకు ఒక్క రూపాయి జీతం లేకుండా పనిచేశాను. నేను కానీ, మా కుటుంబ సభ్యులు కానీ ఎన్నడూ రాజకీయాల్లో తిరిగింది లేదు. అసలు మమ్ములను ఎందుకు తప్పుకోమంటున్నారని అడిగితే సమాధానం చెప్పడం లేదు. నా పరిధిలో 25 గ్రూపులు ఉన్నాయి. వారిని బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారు. గడిచిన ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ నాయకులు మా గ్రామాల్లో ఏ ఒక్కరిని తొలగించలేదు.

–దుడ్డు పద్మ, యానిమేటర్, చిమ్మిరిబండ, మార్టూరు మండలం

కలెక్టర్‌ను కలిసినా ఫలితం శూన్యం



నేను పమిడిపాడు జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలిగా 2008లో చేరాను. జూన్ 16న హెచ్ఎం పట్టాభిరామిరెడ్డి మాకు రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయి. మీరు విధులు నుంచి తొలగాలన్నారు. అదేమని అడిగితే సమాధానం చెప్పలేదు. జూన్ 21న విధుల నుంచి తొలగించారు. అప్పటినుంచి ఎంఈవో, డీఈవోల వద్దకు తిరిగినా ప్రయోజనం లేదు. కలెక్టర్‌కు మూడుసార్లు అర్జీలు ఇచ్చాను. అయినా ఫలితం లేదు.

–బేతంశెట్టి కనకమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, పమిడిపాడు, కొరిశపాడు మండలం

యువతలో నైపుణ్యాల మెరుగుకు క్రీడలు దోహదం

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల : క్రీడా పోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను జిల్లా కలెక్టర్ మురళి మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఎస్‌జీఎఫ్ జెండాను కలెక్టర్ ఆవిష్కరించగా, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు జిల్లాల వారీగా కవాతు నిర్వహించారు. క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను కలెక్టర్, శాసన సభ్యులు పరిచయం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ బీచ్ వాలీబాల్ బంతిని కొట్టి క్రీడాకారులలో స్ఫూర్తి నింపారు. ముప్పాయపాలెం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కలెక్టర్ చెప్పారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. యువత ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మీ నైపుణ్యాలను మెరుగు దిద్దుకోవడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. టీంగా పనిచేయడానికి స్ఫూర్తి నింపుతాయన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారు అంతర్‌రాష్ట్ర పోటీలలో బహుమతులు సాధించాలన్నారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని మరోసారి విజయం కొరకు ముందుకు పోటీ పడాలన్నారు. ఐకమత్యాన్ని మరింత బలపరుస్తాయన్నారు. సముద్ర తీరం వెంబడి మంచి ఏర్పాట్లతో పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన 13 జిల్లాల క్రీడాకారులకు మంచి వసతి, భోజనం కల్పించాలని అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పర్యాటక రంగంగా ప్రసిద్ధి చెందిన సూర్యలంక బీచ్‌లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సూర్యలంక బీచ్‌ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. గెలుపోటములు ఒకే లాగా స్వీకరించాలని డీఈఓ పురుషోత్తం అన్నారు. విజేతలు ఒడిశాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొని బహుమతి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ పి గ్లోరియా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కె పాల్‌కుమార్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి, 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కృషి నేటి తరానికి స్ఫూర్తి

- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి
- ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ జె.వెంకట మురళి



మానవహారం నిర్వహించిన విద్యార్థులు

బాపట్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం నిర్మాణానికి చేసిన కృషిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. రాజ్యాంగానికి ఆమోద ముద్ర పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తం వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్, పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా అధికారులు, విద్యార్థులు ర్యాలీగా అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో నవంబర్ 26 మరువలేని రోజు అన్నారు. దేశ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినమని అన్నారు. రాజ్యాంగంలో పౌరులందరికి ప్రాథమిక హక్కులు కల్పించారని తెలిపారు. దేశంలో జరిగే కార్యకలాపాలన్నీ రాజ్యాంగానికి లోబడి జరగాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వెనుకబడిన సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి

బాపట్ల : వెనుకబడిన సామాజిక వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో సమానత్వానికి ప్రజాస్వామ్యం సంరక్షణగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్‌గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘం నాయకులు, చారువాక, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులివ్వకా.. రుచిలేక !

- భారంగా మారిన మధ్యాహ్న భోజన పథకం
- మండుతున్న నిత్యావసర ధరలు
- ఇప్పటికీ పాత మోనూ ధరలే
- మూడు నెలలుగా అందని గౌరవవేతనం
- విద్యార్థులకు అందని పౌష్టికాహారం
- కోడిగుడ్లు, చిక్కీలకు కొరతే



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

వేటపాలెం: విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి నిత్యావసర ధరల పెరుగుదల శరాఘాతంగా మారింది. పెరుగుతున్న ధరలకు తగ్గట్లు ప్రభుత్వం బడ్జెట్ పెంచడం లేదు. దీంతో విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత తగ్గుతోంది. పౌష్టికాహారం అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలతోపాటు పాఠశాలలకు కూడా ధరల మంట తగులుతోంది. గత ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి, మన బడి–నాడు నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చింది. కార్పొరేట్‌కి దీటుగా విద్యాబోధనతో పాటు పౌష్టిక విలువతో కూడిన ఆహారాన్ని అందించేది. అప్పట్లో తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడులకే పంపేందుకు ఆసక్తి చూపేవారు. నిత్యావసర ధరలతో పాటు అన్ని రకాల ధరలూ ఆకాశన్నంటుతున్నాయి.

జీతాలు లేక.. అప్పులు చేసి..

కుకింగ్ ఏజన్సీ నిర్వాహకులకు వంట భారంగా మారింది. మూడు నెలలుగా వారికి ఇవ్వాల్సిన గౌరవేతనంతోపాటు నిర్వహణ ఖర్చులకు సంబంధించిన బిల్లులు అందలేదు. అప్పు చేసి మరీ పిల్లలకు భోజనం చేసి పెడుతున్నారు. బిల్లులు సకాలంలో అందక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. దీంతో రుచికరమైన, నాణ్యమైన భోజనం పిల్లలకు అందడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మోనూ మేరకు సోమవారం అన్నంతో పాటు పప్పుచారు, గుడ్డు, చిక్కి, మంగళవారం పులిహోరా, టమాటా పప్పు, గుడ్డు, బుధవారం విజిటేబుల్ రైస్, పెసరపప్పు, అన్నంతో పాటు టమాటా చట్నీ, గుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, చిక్కీ, శనివారం అన్నంతోపాటు సాంబారు, స్వీట్, పొంగల్ పెట్టాలి. ఇందుకోసం ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థికి రూ.5.88, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.8.57 దాకా కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులకు అందిస్తున్నారు. మెనూ ధరలు గత ప్రభుత్వంలోనివే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంకా ధరలు పెంచలేదు. ఏజెన్సీ నిర్వహకులకు ప్రతి నెలా ఇవ్వాల్సిన గౌరవ వేతనం తాలుకూ మూడు నెలలుగా ఇవ్వలేదు. గతంలో టీడీపీ ప్రభుత్వం కాలంలో గౌరవేతనం కేవలం రూ.1000 ఇచ్చేవారు. అనంతరం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏజెన్సీ నిర్వాహకులకు గౌరవేతనం రూ. 3 వేలకు పెంచారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవేతనం పెంచిన దాఖలాలు లేవు.

గుడ్లు, చిక్కీలకు కరువే..

కొన్ని పాఠశాలల్లో కోడిగుడ్లు, చిక్కీలు లేకపోవడంతో కేవలం సాంబారు, అన్నంతో కాలం వెళ్లదీస్తున్నారు. చిక్కీలు లేక పోవడంతో అవీ ఇవ్వడం లేదు. సరిపడా కోడిగుడ్లు, చిక్కీలు సరఫరా కావడంలేదని హెచ్ఎంలు చెబుతున్నారు. నిత్యావసర వస్తువులు, కూరగాయలు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో నిర్వాహకులకు ఖర్చులు పెరిగాయి. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదు. ఫలితంగా మధ్యాహ్నం భోజనంలో నాణ్యత తగ్గింది. దీంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తినలేక అవస్థలు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు.

మెనూలో మార్పులపై చర్చించారు



ప్రస్తుతం మధ్యాహ్న భోజనం పథకంలో ఉన్న మెనూ మార్పుల కోసం చర్చించాం. ఇంకా దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం త్వరలో మారుస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి. మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని తయారుచేసి పెట్టాలని అన్ని ఏజెన్సీల నిర్వాహకులకు సూచించాం.

– పురుషోత్తం, ఎంఈవో, వేటపాలెం

దేశానికి అంబేడ్కర్ అందించిన వరం రాజ్యాంగం



గుంటూరుఎడ్యుకేషన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన గొప్పవరం రాజ్యాంగమని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెనీ క్రిస్టినా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లౌకిక, సామాజిక అంశాలతో కూడిన గొప్ప రాజ్యాంగంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అన్ని కోణాల్లో ఆలోచించి అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపకల్పన చేశారని అన్నారు. ప్రపంచం మెచ్చే గొప్ప మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషికి 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి షాపులో చోరీ

రూ.15 లక్షల నగదు, సీసీ కెమెరాల మదర్ బోర్డు అపహరణ



షాపును పరిశీలిస్తున్న సీఐ, ఎస్సైలు, క్లూస్ టీమ్

అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ నాయకుడికి చెందిన మోటార్లు, వాటర్ పైపుల షాపులో సోమవారం అర్ధరాత్రి చోరీ జరగ్గా మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. సీఐ పీ. కృష్ణయ్య వివరాల మేరకు ...అద్దంకి పట్టణంలోని వైఎస్సార్ సీపీ నాయకుడు యం గోపాల్‌రెడ్డి శ్రీరామ్ ఏజెన్సీ, పాలడెయిరీ నిర్వహిస్తుంటాడు. ఈ నేపథ్యంలో డెయిరీలోకి సంబంధించి రైతుల వద్ద ఆవులను కొనుగోలు చేసేందుకు సోమవారం రాత్రి రూ.15.35 లక్షలు సిద్ధం చేసుకుని కౌంటర్‌లో పెట్టి తాళాలు వేసుకుని ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం షాపు తీసి చూసేసరికి లైట్లు అన్నీ వేసి ఉన్నాయి. కౌంటర్ వద్ద చిందరవందరగా ఉంది. అనుమానంతో కౌంటర్‌లో చూడగా నగదు కనబడలేదు. నగదుతోపాటు, షాపులో ఉన్న సీసీ కెమెరాల ఏర్పాటులో ఉన్న మదర్ బోర్డును కూడా దొంగిలించుకుపోయారు. విషయం తెలుసుకున్న సీఐ, ఎస్సై ఖాదర్‌బాషా అక్కడకు చేరుకుని దొంగతనం జరిగినతీరును పరిశీలించారు. షాపు యజమాని గోపాల్‌రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. క్లూస్‌టీమ్ వచ్చి వేలిముద్రలు సేకరించారు. చీరాల డీఎస్పీ మొయిన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అద్దంకిలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గస్తీని పెంచాలని, అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ్యాలని సీఐకి సూచించారు.

పానెం చిన హనిమిరెడ్డి పరామర్శ

సోమవారం అర్ధరాత్రి నగదు అపహరణకు గురైన వైఎస్సార్ సీపీ నాయకుడు మేడం గోపాల్‌రెడ్డి శ్రీరామ్ ఏజెన్సీ షాపుని నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పరిశీలించి, పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

వెల్లటూరు చానల్ చప్టా పునర్నిర్మాణానికి చర్యలు

- కృష్ణా డెల్టా సిస్టమ్ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ రాంబాబు
- కూలిన చప్టాను పరిశీలించిన చీఫ్ ఇంజినీర్
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- రైతులకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక పనులు



చప్టాను పరిశీలిస్తున్న కృష్ణా డెల్టా సిస్టమ్ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ రాంబాబు

భట్టిప్రోలు: కూలిపోయిన వెల్లటూరు చానల్ చప్టా పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు కృష్ణా డెల్టా సిస్టమ్ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ డి.రాంబాబు (విజయవాడ) తెలిపారు. మంగళవారం ఆయన భట్టిప్రోలు సమీపంలో కూలిపోయిన వెల్లటూరు చానల్ చప్టాను ఇరిగేషన్ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. రాంబాబు మాట్లాడుతూ చప్టాను అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. వారం, పది రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు ఇరిగేషన్ శాఖాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ టి.వెంకటరత్నం, డీఈ జి.దీన్ దయాళ్, డ్రైనేజీ డీఈ మురళీకృష్ణ, ఏఈలు సువర్చల, అబ్దుల్ సలామ్, చక్రవర్తి నాయక్, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చానల్‌కు నీరు నిలుపుదల

ప్రత్యామ్నాయ పనుల నిర్వహణలో భాగంగా తాత్కాలిక పనులు నిర్వహించి సాగునీరు అందించేందుకు వెల్లటూరు చానల్ కాల్వ కట్టపై వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్లు పొక్లెయిన్‌తో తొలగిస్తున్నారు. చప్టా కూలిపోవడంతో ప్రస్తుతం చానల్‌కు నీటిని నిలుపుదల చేశారు. చానల్ పరిధిలోని భట్టిప్రోలు, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల పరిధిలో సాగునీరు పారుదల నిలిచిపోయింది.

- 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

నిజాంపట్నం: నాటుసారా అమ్మినా, తయారు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్‌ప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని దిండి పంచాయతీ అదవల గ్రామ సమీపంలో మంగళవారం దాడులు నిర్వహించారు. అదవల గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలోని మడ అడవుల్లో నాటుసారా తయారీకి దాచి ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. సారా తయారీకి వినియోగించే బట్టీని గుర్తించి ధ్వంసం చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నిట్ నెం.37/తె.టి.ఓ/2024-25 ది. 26-11-2024

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

	మొత్తము పనులు - 24	అంచనా వ్యయము: రూ.111.55 లక్షలు
	పని నెం: 01 నుండి 22 లకు :	
1	టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ.	: ది.27-11-2024 ఉదయము గం. 11.00ని ల నుండి
2	టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ.	: ది.04-12-2024 ఉదయము గం. 11.00ని ల వరకు
3	ప్రైస్ బిడ్ తెరచు తేదీ	: ది.04-12-2024 మధ్యాహ్నము 02.00 గం. లకు
	పని నెం: 23 నుండి 24 లకు :	
4	టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ.	: ది.27-11-2024 ఉదయము గం. 11.00ని ల నుండి
5	టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ.	: ది.30-11-2024 ఉదయము గం. 11.00ని ల వరకు
6	ప్రైస్ బిడ్ తెరచు తేదీ	ది.30-11-2024 మధ్యాహ్నము 02.00 గం. లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.

కమీషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

రాజ్యాంగ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్

బాపట్లటౌన్: రాజ్యాంగ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నవంబర్ 26 అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిందన్నారు. పరాయి పాలన నుంచి విముక్తి పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఇది ఎంతో గర్వకారణమన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంలో సామాన్యులు సైతం రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు అవ్వడమే కాకుండా ప్రజా స్వేచ్ఛకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించిన రాజ్యాంగం అన్నారు. రక్షణలు కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించిందన్నారు. పేద, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎంతగానో కృషిచేశారని, మహనీయుని జీవిత ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. రాజ్యాంగ విలువలను, ప్రతిష్టతను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్‌శాఖ పాత్ర ముఖ్యమైనదని, అందులో భాగంగా పోలీసులు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలన్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగబద్ధంగా నడవాలని భారత రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఓ వి. శ్రీనివాసరావు, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

డివిజన్ స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నిజాంపట్నం: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని, ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం, సాంఘికశాస్త్ర దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని చింకపాలెం జెడ్పీ హైస్కూల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మురళీమోహన్ ఆధ్వర్యంలో బాపట్ల డివిజన్ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మురళీమోహన్ మాట్లాడారు. పోటీల్లో ప్రథమ స్థానం జి చైత్రపౌర్ణమి, పి షణ్ముకసాయి, వై ఋషిశ్రీ, ద్వితీయస్థానం ఎల్ గణేశ్‌కుమార్, వి రామకృష్ణ, టి హేమకుమార్, తృతీయస్థానం కె పుష్పహాసిని, ఎం హేమంత్, వి చందు సాధించినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ యాకూబ్, నాయుడు వెంకటేశ్వరరావు, డి రామకృష్ణ, జి పుల్లారావు, కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్

ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీ పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

బాపట్ల: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో వచ్చే ప్రతి అర్జీని అధికారులు నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పీజీఆర్ఎస్ అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసిన అర్జీలకు అధిక ప్రాధాన్యం నివ్వాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని అన్నారు. గడువు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మార్టూరు, బాపట్ల మండలాలలో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ఆరా తీశారు. జాప్యంపై వివిధ మండలాల అధికారులను నిలదీశారు. నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు సేకరించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో రూ.3.40 కోట్లు బకాయిలు ఉండగా, చీరాల డివిజన్‌లో రూ.5.24 కోట్లు, రేపల్లె డివిజన్‌లో రూ.4.83 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా రూ.13.47 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. వీఆర్‌ఓలకు లక్ష్యాలు నిర్దేశించి వసూలుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.


జోనల్ స్థాయి పోటీల్లో మోడల్ విద్యార్థుల ప్రతిభ




విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జె.సరళ

చీరాల అర్బన్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 25న గుంటూరులోని ఉర్దూ హైస్కూల్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి వివిధ పోటీలలో చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ జె.సరళ మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయిలో పాటల పోటీల్లో కె.మనస్విని ప్రథమస్థానం, క్విజ్ పోటీలో పీవీఎస్ఎస్ సంతోష్ ప్రథమ స్థానం, డిబెట్‌లో ఎ.అభిషేక్, ఆర్.రోహిత్‌బాబు ద్వితీయస్థానంలో నిలిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారన్నారు. జోనల్ స్థాయిలో జరిగిన పోటీల్లో కూడా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కార్యక్రమానికి హాజరైన గుంటూరు జిల్లా పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు లింగేశ్వర్‌రెడ్డి, గుంటూరు జిల్లా డీఈఓ సీవీ రేణుక, గుంటూరు జిల్లా ఉమ్మడి పరీక్షా మండలి సెక్రటరీ తిరుమలేష్, జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎండీ ఖాసింల చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

యూటీఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా భవనం



శ్రీనివాసరెడ్డి



రావి పద్మావతి

కారంచేడు: యూటీఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా మండలంలోని దగ్గుబాడు మెయిన్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భవనం శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బాపట్ల యూటీఎఫ్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. మండలం నుంచి ఎప్పటి నుంచో యూటీఎఫ్‌కు ఎనలేని కృషి చేస్తున్న భవనం శ్రీనివాసరెడ్డికి స్టేట్ కౌన్సిల్‌లో మెంబర్‌షిప్ ఇవ్వడం అభినందనీయమని ఎంఈఓలు ఎంపీ సత్యనారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లులు అభినందించారు. యూటీఎఫ్ జిల్లా శాఖలో కార్యదర్శిగా కారంచేడులో హెచ్‌ఎంగా పనిచేస్తున్న రావి పద్మావతి ఎన్నికయ్యారు. వీరిద్దరినీ మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏ శ్రీనివాసరావు, పావులూరి శ్రీనివాసరావు, జీ రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

TENALI MUNICIPALITY
E-procurement Recall & Tender notice

E-procurement Recall & Tender notice No.16 &17/2024-25/ 15th FC Grants & General Funds Online tenders are hereby invited from the contractors/ contracting agencies for No. of tender Works : 3 for Estimated Amount Rs.46.28 Lakhs. The tender document is available for download from 26.11.2024 (04.00pm) onwards and last date for bid submission for tender is on 29.11.2024 (3.30pm) & 10.12.2024 (3.30pm) Further details can be seen at re' procurement market Place i.e., "www.apeprocurement.gov.in".

Sd/- COMMISSIONER, TENALI MUNICIPALITY

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం

సింగరకొండ, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండరు నోటీసు నెం.02/2024, తేది.26-11-2024

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, సింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానమునకు అవసరమయిన నిత్యావసర సరుకులు సప్లయి చేయుటకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ పిలవటమైనది. వివరములు కొరకు www.eprocurement.gov.inలో ap.endowmentsdepartmentmarketing నందు చూడగలరు.

పూర్తి వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" - ప్రొక్యూర్‌మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం. 37/2024-25 తేది : 25-11-2024

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 37/2024-25

మొత్తం పనుల సంఖ్య	:	10
అంచనా మొత్తం	:	రూ. 80,90,000/-
టెండరు బిడ్‌లు కనబడు తేది	:	25-11-2024 ఉ॥ 10.30 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	10-12-2024 సా॥ 3.00 గం లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	:	10-12-2024 సా॥ 3.15 గం లకు

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నగరపాలక సంస్థ, గుంటూరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, 3ఫిసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గదునాపర్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704

ఆస్తి తనిఖీ కొరకు : 90040 84875

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు కుదువ వేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద [illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై [illegible]

రుణగ్రహీత(లు): మెస్సర్స్ నాగ తేజశ్విని కాటన్ సిండికేట్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: శ్రీ పాలుగు సత్యనారాయణ మరియు శ్రీ రేగుల చిన కోటయ్య, [illegible] గుంటూరు. [illegible]

డిమాండ్ నోటీసు తేది: 19-06-2018 బకాయి మొత్తం: తేది.18-06-2018 నాటికి రూ.1,48,77,745/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (తదుపరి చెల్లించిన మొత్తం తీసివేయబడును).

ఆస్తి షెడ్యూలు: ఆస్తి-1: షెడ్యూల్ -ఎ: (శ్రీ రేగుల చినకోటయ్య గారు తనఖా చేసిన ఆస్తి, గుంటూరు యస్ఆర్ఓ, సేల్ డీడ్ నెం.11533/2011, తేది.28-09-2011 ప్రకారం): షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు, ఏటుకూరు రోడ్డు, టి.ఎస్.నెం.691, 692, 693, 694 మరియు 695లోని 14040 చ॥గజాలు లేదా 12241 చ॥మీటర్ల విస్తీర్ణంలోని ఆస్తి. [illegible] సైన తెలిపిన నాలుగు హద్దుల మధ్య అస్సెస్‌మెంట్ నెం.27689/117, ఎలక్ట్రిక్ సర్వీస్ కనెక్షన్ నెం.172486, డోర్ నెం. 19-8-30తో [illegible] 765 [illegible]

రిజర్వ్ ధర : రూ.19,11,000/- ధరావత్తు : రూ.1,91,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: శ్రీమతి గోరంట్ల లలిత కుమారి గారు తనఖా చేసిన ఆస్తి, గుంటూరు యస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.13799/2005, తేది.06-10-2005 ప్రకారం): గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, శ్రీనివాసరావుపేట, 60 అడుగుల రోడ్డు. [illegible] పట్టా నెం.1063, సైమాన్ నెం.35, బ్లాక్ నెం.21, ఆర్ అగ్రహారం అర్బన్ లాండ్ సీలింగ్ [illegible] డోర్ నెం.17, బ్లాక్ నెం.18, టియస్ నెం.519లోని మొత్తం ఎ.3.06 సెంట్లలో 252 చ॥గజాలు లేదా 210.70 చ॥మీటర్ల భూమి. [illegible]

రిజర్వ్ ధర : రూ.54,43,000/- ధరావత్తు : రూ.5,44,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 18-12-2024 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:02-12-2024 నుండి 17-12-2024 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో [illegible] M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in & [illegible] 91 - 8291220220, Mail ID : support.ebkray@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఇతర ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : [illegible] PSB Alliance [illegible] (Pre-Bid EMD) [illegible] ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-11-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(2) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible] తేది 11.12.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన [illegible]

ఇ-వేలం తేది & సమయం: 11-12-2024, ఉ॥ 11.00 గం.లకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 11-12-2024, ఉ॥ గం॥ 10.00 గంటల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును Min. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.12.2024, ఉ॥ 10.00 గం.ల లోపుగా పొందుపరచి జమచేయాలి.

క్ర. నెం	రుణగ్రహీత/హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనది)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు. మెస్సర్స్ సూర్య బాలాజీ కాటన్ ట్రేడర్స్, పార్ట్‌నర్లు: శ్రీ ఎ కోటేశ్వరరావు మరియు శ్రీ ఎ వెంకటేశ్వర్లు మరియు మెస్సర్స్ శేషసాయి ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ ఎ కోటేశ్వరరావు.	రూ. 2022.97 లక్షలు	[illegible] 4212/1996 తేది 19.12.1996 [illegible] 125 చ॥గజాల స్థలంలో [illegible]	రూ. 30.75 లక్షలు	రూ. 3.08 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్. మెస్సర్స్ విజయ కాటన్ ట్రేడర్స్ [illegible]	రూ. 738.39 లక్షలు	[illegible]	రూ. 34.35 లక్షలు	రూ. 3.43 లక్షలు
3	గుంటూరు మెయిన్ బ్రాంచ్. M/s శ్రీ బాలాజీ కాటన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ [illegible] మరియు హామీదారు శ్రీ [illegible]	రూ. 371.82 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, [illegible] డి.నెం.3872/2015 ప్రకారం [illegible] ఎ. 0.47 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 10.50 లక్షలు	రూ. 1.05 లక్షలు
			ఆస్తి నెం.2: [illegible] ఎ. 0.98 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 33.00 లక్షలు	రూ. 3.30 లక్షలు
			ఆస్తి నెం.3: [illegible] 3872/2015 [illegible] ఎ. 0.27 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 9.47 లక్షలు	రూ. 0.95 లక్షలు
			ఆస్తి నెం.4: [illegible] ఎ. 0.50 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 17.50 లక్షలు	రూ. 1.75 లక్షలు
4	గుంటూరు మెయిన్ బ్రాంచ్. M/s [illegible] ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి [illegible]	రూ. 376.99 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, [illegible] డి. నెం: 255, డోర్ నెం.2-1, [illegible] డాక్యుమెంట్ నెం. 5786/1981, తేది 29-05-1981 ప్రకారం 172.00 చ॥గజాల [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 12.50 లక్షలు	రూ. 1.25 లక్షలు
			ఆస్తి నెం.2: [illegible] డి.నెం: 255, డోర్ నెం.2-31, [illegible] డాక్యుమెంట్ నెం. 3310/2011, తేది 02-08-2014 ప్రకారం 113.33 చ॥గజాల [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ.14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
			ఆస్తి నెం.3: [illegible] 672/2 & 609, ప్లాట్ నెం: 3 లోని 266.66 చ॥గజాల ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం. 2160/2013, తేది 18-11-2013. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.7.20 లక్షలు	రూ. 0.72 లక్షలు
			ఆస్తి నెం.4: [illegible] ప్లాట్ నెం: 4 లోని 360.00 చ॥గజాల ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం. 2159/2013, తేది 18-11-2013. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.9.70 లక్షలు	రూ. 0.97 లక్షలు
			ఆస్తి నెం.5: గుంటూరు జిల్లా, [illegible] డి. నెం.177/C నందు మొత్తం ఎ. 0.12 సెంట్లలోనున్న 239.00 చ॥గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.6.00 లక్షలు	రూ. 0.60 లక్షలు
			ఆస్తి నెం.6: గుంటూరు జిల్లా, [illegible] డి. నెం.177/C నందు మొత్తం ఎ. 0.43 సెంట్లలోనున్న 1399.70 చ॥గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.34.00 లక్షలు	రూ. 3.40 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 05.12.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

ఈ బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో పెంచవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (Ebkray). వెబ్‌పోర్టల్ https://ebkray.in. హెల్ప్‌డెస్క్: 7046612345/ 6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com/ support.ebkray@procure247.com

తేది: 22.11.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్